అంతవరకూ రాజకీయాల్లో పోటీగా నిలిచిన వ్యక్తినే నాయకుడుగా అతను ఎలా అంగీకరించాడు?!

# రాందేవ్ కథ

## నాయకుడు

మూడు రోజుల నుంచి విడతెరిపి లేకుండా వాన. ముందు ముసురులా ప్రారంభమై, తుంపరలా మొదలై మొదటిరోజు మధ్యాహ్నానికి ఎక్కువై, ధారాపాతంగా కురుస్తూనే ఉంది.

శ్రావణంలో మూడు రోజుల వాన అంటే గోదావరి లంకల్లో జనానికి భయం. పగలుకీ రాత్రికీ తేడా తెలియకుండా మసక చీకటి. మనుష్యులు ఇళ్ళల్లోంచి కదిలే ప్రసక్తే లేదు. హోరుమని వీచేగాలికి కొబ్బరి చెట్లు తల విరగబోసుకుని శివమెత్తిన గంగానమ్మల్లా తలలూపుతూ వున్నాయి. వాన మొదలైన మొదటి రోజే కరెంటు ఆపేశారు.

రెండోరోజు మధ్యాహ్నానికి ఊరికి అర క్రోసు దూరంలో వున్న గౌతమీ పాయ ఉగ్రరూపం దాల్చింది. కొండంమీద నుంచి పడే జలపాతం శబ్దంలా మొదలై హోరుగా మారింది. వాన అని కూడా లెక్క చెయ్యకుండా కుర్రాళ్ళు పిల్లలు గోదారి 'చూడ్డానికి' తడుస్తూ వెళ్ళారు. వడ్డున నిలబడ్డ పిల్లలు ఆ దృశ్యం చూసి భయంగా వెనకడుగేశారు.

ఎర్రటి జేగురు రంగులో నీళ్ళు. నురగలు కక్కుతూ సుడులు తిరుగుతూ పోతూ వుంది. అడవుల్లో నుంచి కొట్టుకొచ్చిన కంపా కంపా, చెట్లూ, మొక్కా, పసిరికా, తీగా ఆ సుడిలో, ఆ ఎర్రటి నీటిలో నిస్సహాయంగా కొట్టుకుపోతున్నాయి. గట్లు విరిగి పడుతున్నాయి.



రాత్రి నిశ్శబ్దంలో ఆ హోరు మరీ ఎక్కువైంది. గోదారి గట్లు తెంచుకున్నట్లుంది అనుకున్నారు జనం భీతితో.

సాంబమూర్తి గారింట్లో మరీ ఆందోళనగా వున్నారు. అమలాపురం కాలేజీలో చదువుతున్న పందొమ్మిదేళ్ళ శంకరానికి వారం రోజుల నుంచీ జ్వరం. స్థానికంగా వున్న ఆర్ఎంపీ వైద్యం

చేస్తున్నాడు. ఆయన సైకిలు మీద వూరూరా తిరుగుతూ వుంటాడు. మకాం మాత్రం గట్టువతల. గోదారి వరదలు మొత్తం డెల్టా అంతా ముంచకుండా ఏటి గట్లు నిర్మించారు – బ్రిటిష్ హయాంలో. వరద నీరు గట్టు దాటదు. లోపలున్న గ్రామాలను మాత్రం ప్రతీ ఏటా ముంచేస్తూ వుంటుంది.

వాన మొదలయినప్పటి నుండి డాక్టరుగారు రావడం లేదు. ఇంట్లో వాళ్ళు, మిగిలిన పాత మందులే ఇస్తున్నారు. జ్వరం తగ్గుముఖం పట్టలేదు. వానకే ఝడిసిన డాక్టరు వరదల్లో వస్తాడా?

సాంబమూర్తిగారు ఇక ఓపిక పట్టలేకపోయారు. పాలేరును పిలిచి సైకిలిచ్చి డాక్టరును తీసుకు రమ్మని పంపారు. వాడు 'రయ్యి రయ్యినా' సైకిలు తొక్కుతూ ఆ వానలోనే డాక్టరున్న వూరికి వెళ్ళాడు. డాక్టరింట్లోనే వున్నాడు. సాంబమూర్తిగారు పిలిచారనగానే 'వాన వస్తొందే' అన్న వంక పెట్టి మానేయడానికి లేదు కాబట్టి, తనూ సైకిలెక్కి బయలుదేరారు.

పాలేరు గట్టు దాటేటప్పటి చీలమండదాకా వున్న నీరు, మోకాళ్ళ వరకు వచ్చింది గట్టువతల. ఆ నీటిని చూడగానే డాక్టరుకు తన స్టెతస్కోపు మర్చిపోయానన్న విషయం గుర్తుకొచ్చింది.

"ఒరే వారాయుడూ! మువ్వెల్తా ఉండు. వేమ స్టెతస్కోపు తెచ్చుకొచ్చి క్షణాల్లో వచ్చేస్తాను" అని వెనుతిరిగాడు.

పాలేరు తిరిగొచ్చి సాంబమూర్తితో చెప్పాడు "ఆరేదో గొట్టం మరిచిపోయారంటండి. బేగెల్లి తెచ్చుకొస్తా మ్నువ్వు నడవమన్నారండి" అని. సాంబమూర్తిగారు కొడుకు పడుకునున్న మంచం దగ్గరకెళ్ళి వంటి మీద చెయ్యేసి చూశారు. కాలిపోతూ వుంది. "అబ్బ! ఏం జ్వరమో! పీడించేస్తూంది. ఏ టైఫాయిడో కలరానో కాదు కదా!" అని అనుకున్నారు. ఆయన గుండెల్లో రాయి పడింది. అలా అయితే ఇది విష జ్వరమే! మొండి జ్వరం. ఎంతకీ తగ్గదు.

అంతలోనే ఆయనకో ఆలోచనొచ్చింది. అమలాపురం తీసుకెళ్తే ఏదో నర్సింగ్‌హోమ్‌లో చేర్పించొచ్చు. "ఒరే వారాయుడూ! బండి సిద్ధం చెయ్యరా? రేవుకు. అబ్బాయిగార్ని అమలాపురం పట్టికెళ్దాం" అన్నాడు.

వారాయుడు నోరు వెళ్ళబెట్టాడు. "అయ్ బాబో! ఏంటండి! వరదండి! అమ్మోరి గుడికాడ మొండెం దాకా నీరొచ్చిసిందండి! రేవు కెళ్ళటమే! ఇప్పుడు రేవెక్కాడుందండి బాబూ! అంతా నీరే! బండి కట్టినా ఎడ్లు బెదురుతాయండి"

వారాయుడు మాటల్లో నిజాన్ని గ్రహించాడు సాంబమూర్తి.

మళ్ళీ లోపలికి వెళ్ళి కొడుకుని చూశారు.

మగతగా పడి వున్నాడు శంకరం.

పెదవులు ఎండిపోయాయి. కదలడానికి ఓపిక లేకపోవడం వల్ల స్థాణువులా పడి వున్నాడు.

"ఒరే నారాయుడూ! అవతలి వీధిలో ఉమాపతి (హోమియోపతి) వొస్తున్నాడురా! ఆయన్ని పిలుచుకురా!"

"ఆయనాండీ! ఆయన వూరెళ్ళిపోయారండి. యాత్రకంట. ఇంకా వారం వరకు రారండీ"

"ఎల్లాగరా మరి!"


సాంబమూర్తి నారాయుడుని సలహా అడగడు సాధారణంగా. మంచి సలహా ఏదైనా చెప్పినా "వెధవ... నోర్మూస్కో. ఏటి. ఏ సంగతి గుర్తుండే మాట్లాడ్తన్నావా? బాగా ఎండెక్కువయి కొవ్వెక్కువయింది నాయాళ్ళకు" అని విసుక్కునేవాడు.

సంవరం స్థితి చూసి నారాయుడు సలహా తీసుకోవడానికి వెనుకాడడం లేదు, సాంబమూర్తి ఇప్పుడు.

"బాబయ్యా! నమ్మడిగారు కాబట్టి చెప్తన్నా. రాజుల వీధిలో సత్తిన్నారాయణ బాబుకు వొయిద్దం తెలుసంట. బయట దాకటేరెవరూ రాః వరదలో రాలేరు. అంచేత..."

"ఛత్... ఎదవ నాయాలు! ఆ సత్తిగాడి పేరెత్తకు! కుళ్ళపొడుస్తా" అని సాంబమూర్తి అరిచాడు. పాలేరు చిన్నబుచ్చుకున్నాడు.

వాన తెరిపిచ్చే సూచనలే లేవు. ప్రాంతీయ వార్తల్లో గోదావరి నీటిమట్టం భద్రాచలంలో ప్రమాద సూచిక పైన పదిహేనడుగుల పైగా ప్రవహిస్తోందిట. భద్రాచలం పట్నం అంతా వరద నీటిమయమని, స్వామివారి గుడి మాత్రం వరద తాకిడికి తగలలేదని చెప్పారు. రాజమండ్రి, కోటిపల్లి, నరసాపురం, గన్నవరం, అక్విడట్టు ప్రాంతాల్లో కొత్తగా కోటి ఘనపుటడుగుల నీరు గంట గంటకు వచ్చి చేరుతోందిట.



చీకటి పడింది. కిరసనాయిలు దీపాలు వెలిగించారు. మామూలు పరిస్థితుల్లో సాంబమూర్తి, మాలపల్లె, ఏనాదిగూడెం, అన్నీ తిరిగి వరదల్లో ఇళ్ళు కోల్పోయిన వాళ్ళకు, ఇతరత్రా ఆస్తినష్టం వచ్చిన వాళ్ళకు ప్రభుత్వం తరఫున సాయం అందేలా చూస్తానని భయపడొద్దని చెబుతూ వుండేవాడు.

శంకరం జ్వరంతో తీసుకుంటూ వుండడంతో ఇల్లు కదలలేదు.

అంతలోనే ముసుగులా ఏదో శంక. ఆ సత్యనారాయణ ఇన్నాళ్ళూ గ్రామాల్లో తిరుగులేని నాయకుడు. పార్టీ పరాభవం పొందడంతో, సత్యనారాయణకు కూడా పెద్ద రోజులొచ్చాయి. కొత్తపార్టీ తనని వేసుకోడంతో తనే ఈ గ్రామాలకు పెద్ద.

'ఆ సత్తిగాడు ఈ వరద ఆసరాగా తన పలుకుబడి పెంచుకోవడం లేదు గదా!' అన్న శంక గుండెల్లో దొలుస్తోంది.

నారాయుడ్ని పిలిచి సత్యనారాయణ ఇంట్లో ఏం జరుగుతూ వుందో చూడమని పంపాడు.

నారాయుడు, గుమ్మం దాటి వీధిలోకి అడుగుపెట్టాడు. గోదావరి పొడుస్తోంది. గంట గంటకూ వరద పెరుగుతోంది. పొట్టి నిక్కరు తడిసేటంత నీరు వచ్చేసింది, రావి చెట్టు దగ్గర.

గోదావరి ప్రవాహపు శబ్దం సింహగర్జనలా దూరం నుంచి వినపడుతూ వుంది. పల్లపు ప్రదేశాల్లో గుంటలు, నూతులు మునిగిపోయాయి. కొబ్బరి తోటల్లో నీరు వెల్లను ఢీకొట్టుతూ పోతూ వుంది.

ఆ నీటిలో పడవలు ఒకటో రెండో, వానను లెక్క చెయ్యకుండా తిరుగుతున్నాయి. పల్లెవాళ్ళు రోడ్లమీద బస్సులు, కార్లు, సైకిళ్ళు ఆగిపోయి, నిలువెత్తు నీరు రావడంతో, అర్జంటుగా వెళ్ళవలసిన వాళ్ళ సదుపాయం కోసం పడవలు. ఇరవై రూపాయల నుంచి వంద రూపాయల వరకు తీసుకుని ఏటిగట్టు దగ్గర వదిలేస్తారు. ఏటిగట్టు దగ్గర బాడవలో నీటి ప్రవాహం వంద అడుగుల వెడల్పుతో ప్రవహిస్తూ వుంటుంది. అతి ప్రమాదకరమైన ప్రవాహం!

పడవను అదుపు చెయ్యకపోతే, అంతర్వేదిలోనో, బెండమూర్లంకలోనో బంగాళాఖాతంలో పడవతో సహా కొట్టుకుపోతారు.

నారాయుడు నడుచుకుంటూ, ఈదుకుంటూ, రాజుల వీధి కెళ్ళాడు. అల్లూరివారి, ఇళ్ళు, రుద్రరాజువారి లోగిళ్ళు, పెనుమత్సవారి బంగళాలు దాటి సత్యనారాయణ ఇంటికొచ్చేసరికి అక్కడ రెండు మూడు వందల మంది జనం గుమిగూడి వున్నారు పాలెంలో మనుషులు గూడెంలోని జనం!

వరదల్లో వాళ్ళ ఇళ్ళు మునిగిపోయాయి. చెంబూ, తప్పేళా నీటిలో కొట్టుకుపోయాయి. గ్రాసాలు నీటిలో

మునిగిపోయాయి. పొయ్యి మీదకు, పొయ్యి క్రిందకు ఏమీ లేదు.

పెద్దలు: పిల్లలు: ఆడవాళ్ళు—వాళ్ళ చేతుల్లో గిరుగారుమంటూ చంటిపిల్లలు.

ఆకలి!

వరద ఆకలిని ఎక్కువ చేస్తుందట. ప్రవాహపు నీటితో బడబానలంలాటి దావానలం కడుపులో రగుల్కొంటుంది. అన్నం దొరకదనే సరికి ఆకలి ఎక్కువవుతుంది.

సత్యనారాయణగారు హడావిడిగా అందరికీ ఆజ్ఞలు జారీ చేస్తున్నారు.

అటకల మీద నుండి బియ్యం బస్తాలు దిగాయి. పెరట్లో నుండి కట్టెలు, వంట చెరుకు. కందిపప్పు, చింతపండు ఉప్పు, అన్నం గుండిగలు, పులుసు పాత్రలు సిద్ధమయ్యాయి.

పొడిగా వున్న ప్రదేశంలో వంట మొదలయ్యింది.

వాన ఉధృతం తగ్గింది.

వంట పొయ్యిల మీద తాత్కాలికంగా వేసిన పందిరి వాన నీటిని పొయ్యిలో పడకుండా ఆపింది.

గూడెంలో వాళ్ళే కాదు, అగ్రకులాల వారూ చేరారు అక్కడ. అందరికీ ఆకలొక్కటే. అందరూ తలో పని మొదలెట్టారు. వంటలో సిద్ధహస్తులు పడుములు బిగించి రంగంలో దిగారు.

గుమ్మడికాయలు తెగాయి. ముక్కలు గుమ్మడికాయలో పదో వంతే. చిన్న ముక్కలు చేసే టైమేది? ఉడుకుతున్న నీళ్ళలో, కుంచాల కొద్దీ కడిగిన బియ్యం పడ్డాయి. వంటలవుతూ వుంటే ఎవరో అన్నారు. వరద నీరు సత్యనారాయణగారింటి ముంగిట్లోకి వచ్చేసిందట.

సత్యనారాయణ బయటకు వచ్చి చూశారు. "భయం లేదు. ఎంత వరదయినా ఇంటి గడప తొక్కదు. భద్రాచలం రాములవారు, తిరుపతిలో ఏడుకొండలస్వామి, సింహాద్రి అప్పన్న, అంతర్వేది లక్ష్మీ నరసింహస్వామి, అప్పనపల్లి బాలబాలాజీ మనకు అండగా వుండగా మనకేంట్రా భయం. నిబ్బరంగా వుం




రహస్యం

"మీ ఆవిడకు అస్సలు కోపం రాదా? అదెలా సాధ్యం?" ఆశ్చర్యంగా అడిగాడు

"ఏం లేదు! కోపం పెరగటానికి కారణం వయసు పైబడడమేనని చెప్పాను అంతే!" అంటూ చిదంబర రహస్యం చెప్పాడు సుబ్బారావు.

—జోకర్ (హైద్రాబాద్)

చెయ్యండి'' అని అభయమిచ్చారు.

జనం అంతా ఆకులేసుకూచున్నారు.

బ్రాహ్మలు కొంతమంది తాటాకు బుట్టలతో వడ్డన మొదలెట్టారు. వరి అన్నం గుమ్మడికాయ బెల్లం కూర, పప్పు పులుసు వచ్చి మిరపకాయలతో. జనం విరగబడి తిన్నారు.

నారాయుడు తను చూసిందంతా సాంబమూర్తికి చెప్పాడు. ఆలోచనలో పడ్డాడాయన.

ప్రభుత్వానికి చెప్పి నష్టపరిహారం ఇప్పించడమా?

కాలే కడుపుకు అన్నం పెట్టడమా?

ప్రభుత్వం వారు వచ్చేంతవరకు ఆగి పిటీషన్లు పెట్టి, మండలాధికార్ల ద్వారా, ఓ పెద్దసభ జరిపి, ఫోటోలు తీయించుకుంటూ, సహాయాన్ని అందించడమా?

స్వంత వనరులతో, కుయి రేపోనవుంచుకున్న తిండి గింజలు, మరో ఆలోచన లేకుండా జనానికి పెట్టించడమా!

ఏది నాయకత్వం! ఇదా? అదా?

సాంబమూర్తి ఆలోచనల్లో వుండగా ఆయన భార్య పిలిచింది.

"ఏమండీ! అబ్బాయి ఏదోలా వేస్తున్నాడండీ!"

ఒక్క ఉదుటన ఆయన శంకరం వున్న మంచం దగ్గరికి వెళ్లాడు.

శంకరం డొక్కలు ఎగిరెగిరి పడుతున్నాయి. చేయి వేస్తే కాలిపోతూ వుంది ఒళ్లు. సంధి ప్రేలాపన మొదలయింది. శంకరం నోట్లో నీళ్లు పోసింది సాంబమూర్తి భార్య, ఏం చేయాలో తెలియక.

రెండు నిమిషాల్లో శంకరం శరీరం విపరీతంగా వణికి భళ్ళున వాంతి చేసుకున్నాడు. 'దభీ'మని మంచం మీద పడ్డాడు.

సాంబమూర్తి భార్య ఏడుపు మొదలు పెట్టింది. ఇంట్లో వున్న ఆడపిల్లలు ఇద్దరు, పనిమనిషి పరుగెత్తుకొచ్చారు. వాళ్ళ ముఖాల్లో ఆందోళన.

"పాడోస! ఇప్పుడే రావాలా! ఎదవ వరద! డొక్కు కొట్టుకుపోతన్నాయి. ఆ డాక్టరు బాబు పిలికి ముడిసిలా వున్నాడు. వరద చూడగానే లగెత్తినాడు..." అని సాంబమూర్తికేసి చూసి "బాబయ్యా! తప్పెట్టుకోనంటే ఓ మాట. ఈ వరదలో ఎవురూ ఇక్కడకు రారు! కొద్దో గొప్పో వైద్దెం తెలిసిన సత్తినారాయణ బాబును అడగండి. ఆయనే చూసుకోవాలి" పనిమనిషి ఏడుస్తూ చెప్పింది.

"అవును! అలా చేయండి" ఏడుస్తూ అంది సాంబమూర్తి భార్య.

తన పార్టీ వాళ్ళేమంటారు? ఇది హైకమాండుకు తెలిస్తే? సత్యనారాయణతో చేతులు కలిపావని పార్టీలో నుంచి బహిష్కరిస్తే?

"వెళ్ళండీ!" అన్న భార్య అరుపుతో

అన్నీ విస్మరించి సాంబమూర్తి సత్యనారాయణ ఇంటివైపు పరుగుతీశాడు.

వరద నీరు. ఎర్రచందనం కలిపిన నీరులా, వేడెక్కిన పలచని లావాలా ప్రవహిస్తోంది. కొట్టుకొచ్చిన చెట్టుకొమ్మలపై అక్కడక్కడ పురుగులు. పరుగెడుతున్న నీటిలో సగం వచ్చిన పాములు. నీరు తగలగానే బుస్సుమంటూ, అంతలోనే భయపడుతున్న ఓ నాగుపాము దూరంగా కొట్టుకుపోయింది.

సాంబమూర్తికి ఇప్పుడు భయం లేదు. శంకరం బ్రతకాలి. కాళ్ళకు నేల అందినంత వరకు నడిచాడు. తర్వాత ఈదుకుంటూ సత్యనారాయణ ఇంటివైపు ప్రయాణం సాగించాడు.

సత్యనారాయణ ఇల్లు చాలా ఎత్తు మీద వుంది.

తడిసిన బట్టలతో వచ్చిన సాంబమూర్తి అక్కడ దృశ్యం చూసి ఆశ్చర్యపడ్డాడు.

కులాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. ఇలాంటిది అందరూ కలిసి పనులు చేసుకుంటూ, వండుకుంటూ తింటుంటే ఆశ్చర్యమేసింది. తాము భోజనం చేస్తుండగా ఎవరూ చూడకూడదనే 'బ్రాహ్మలు' కూడా పంక్తి భోజనాలు చేస్తూంటే వింతగా వుంది.

ఆకలి!

అవసరం!

తన ప్రత్యర్థి ఇంటికి తనూ వచ్చాడుగా!


అవసరం అలాంటిది!

సాంబమూర్తిని చూడగానే సత్యనారాయణ బయటకు వచ్చాడు. "ఆ సాంబమూర్తిగారూ! విశేషమే వుంటుంది. ఈ వానలో, వరదల్లో ఇలా తడిబట్టలతో"

సత్యనారాయణ గొంతులో హేళన లేదు. అలా అనిపించలేదు సాంబమూర్తికి.

"సత్యం బావగారూ, మీరు మా ఇంటికోసారి రావాలి. శంకరం పరిస్థితి ప్రమాదంగా వుంది" అన్నాడు.

మామూలు పరిస్థితిలో 'సత్యం' అన్న రెండక్షరాల మాట విన్నా భగ్గుమనే సాంబమూర్తి "సత్యం బావగారూ!" అని



## రికార్డు ఉష్ణోగ్రతలు

వేసవికాలం వచ్చిందంటే మనకు హడల్! మన భూమిమీద వేసవికాలంలో రికార్డయిన అతి ఎక్కువ ఉష్ణోగ్రత ఎంతో తెలుసా? 1922వ సంవత్సరం సెప్టెంబర్ 13వ తేదీన ఉత్తర ఆఫ్రికాలోని అజీజాలో 58 సెంటీగ్రేడ్ డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదయింది! అలాగే అతి తక్కువ ఉష్ణోగ్రత 1960వ సంవత్సరం ఆగస్టు 29వ తేదీన రష్యాలో మైనస్ 88 సెంటీగ్రేడ్ డిగ్రీలు నమోదయి అందర్నీ వణికించింది! ఈ రెండు ఉష్ణోగ్రతల్ని ఓసారి ఊహించుకోండి ఎలా వుంటుందో!

జూపిటర్

పరిచేసింది శుశ్రూష సేవ.

సత్యనారాయణ గబగా సాంబమూర్తి వెంటనే బయలుదేరాడు. అక్కడ భోం చేస్తున్న పల్లెవాళ్ళు తమ పడవలో ఎక్కించుకుని వాళ్ళిందర్నీ సాంబమూర్తి ఇంటికి తీసుకువచ్చారు.

శంకరం వున్న గదికి పరుగున వెళ్ళాడు సత్యనారాయణ. నాడి చూశాడు. పళ్లెంలో పడివున్న వాంతిని పరీక్షించాడు. వంటిమీద చెయ్యివేసి చూశాడు. కళ్ళూ, నాలుకా పరీక్షించాడు.

బయటకు వచ్చి చేతులు కడుక్కుని అన్నాడు. "జ్వరం తీవ్రంగా వుంది. పిత్తం బాగా వుంది. హఠాత్తుగా వాతంలోకి దింపితే ప్రమాదం"

"ఏదైనా మందు ఇవ్వండి" సాంబమూర్తి భార్య అంది.

"లాభం లేదు చెల్లెమ్మా? మందు ఇచ్చినా వాంతయిపోతుంది. ముందు శంకరం వంటిలో శక్తి కోసం ఏదైనా ఇవ్వాలి!"

"ఏది తిన్నా! తాగినా వాంతయిపోతోంది" సాంబమూర్తి అన్నాడు.

"పట్నంలో అయితే ఇటువంటి పరిస్థితుల్లో గ్లూకోజు ఎక్కిస్తారు"

"పట్నం ఎలాగ? దారులన్నీ మూసుకుపోయాయి. పైన ముసురు. కాలువలో నుంచి పడవలు నడపొద్దని కలెక్టరుగారి మనిషి కబురు పంపాడు. ఆ పరుసు చేసే పెళా ధిక్కరించడం? పోని ఎదురీదుకున్నా పడవతో పాటు అందరం కొట్టుకుపోతాం"

సత్యనారాయణ ఆలోచిస్తున్నాడు. మందిచ్చినా వంట పట్టదు. వాంతయిపోతుంది. ఏది తాగినా అంతే. శంకరం గంట గంటకూ నీరసమైపోతున్నాడు!

ఏం చెయ్యాలి.

కళ్ళ ఎదుట వున్నా కాపాడలేక నిస్సహాయంగా దేముడి మీద వదిలేయడమేనా?

ఇంటి బయటకు వచ్చారిద్దరూ. సాయంత్రం అవుతోంది. ప్రాంతీయ వార్తలు మొదలయ్యాయి. వరద తగ్గుముఖం పడుతోంది భద్రాచలంలో. డెల్టాలో ఇంకా రెండు రోజుల వరకు వుంటుంది.

తెర్లుకు వస్తున్న వరద నీటిని చూడగానే సాంబమూర్తి భోరుమన్నాడు. "బావగారూ! ఏదైనా చేసి శంకరాన్ని కాపాడండి" అని సత్యనారాయణను పట్టుకుని ఏడ్చాడు.

సత్యనారాయణ తన అరవై ఏళ్ళ జీవితంలో ఎన్నో సమస్యలు పరిష్కరించాడు. మూడు దశాబ్దాలుగా ప్రజల నాయకుడిగా ఎంతో పేరు సంపాదించాడు. ఇలాటి క్లిష్ట సమస్యలను ఎన్నో ఎదుర్కొన్నాడు.

కాని!

ఇప్పుడు!

అసహాయంగా నిలబడ్డాడు.

సాంబమూర్తి తన ప్రత్యర్థి కాబట్టా?

ఆపదలో వున్నవారిని ఆదుకు సత్యనారాయణకు తన, పర భేదం లేదు.

అయితే! సమస్య అంత తేలికయినది కాదు.

చీకట్లు పూర్తిగా ముసురుకున్నాయి.

కిరోసిన్ దీపాలు వెలిగించారు.

శంకరం పరిస్థితి దిగజారుతోంది. వాడి జారుతోంది.

మెరుపులాటి ఆలోచన వచ్చింది సత్యనారాయణకు ఆయుర్వేదంలో ఇది వుంది! ఇంతసేపు ఎలా మరిచిపోయాడు. బహుశా ఒకే దిక్కుగా ఆలోచించడం వల్లనేమో!

''చెల్లెమ్మా! అన్నం వండు. ఒక సోలెడు వాలు...'' అరిచాడు సత్యనారాయణ.

ఆశ్చర్యంగా చూశాడు సాంబమూర్తి.

''తొందరగా అమ్మా! అలా చూడకు''

కళ్ళు తుడుచుకుంటూ ఆమె లేచింది అన్నం వండింది.

సత్యనారాయణ కుంచంలో పోశాడు అన్నాన్ని. ''పెరుగు పట్టా'' అన్నాడు.

పెరుగు వచ్చిన తర్వాత అన్నంలో పోశాడు. మెత్తగా కలిపాడు.

''ఈయన భోం చేస్తాడా? శంకరాన్ని అలా పెట్టుకుని ఏమిటీ వింత ప్రవర్తన'' అనుకున్నాడు సాంబమూర్తి.

శంకరం కప్పుకున్న దుప్పటి తీసివేసి, ఎండిన అతని కడుపుపై, ముద్దగా చేసిన అన్నాన్ని ఆరఆరగా రుద్దాడు.

ఆ రాత్రంతా శంకరం దగ్గరే వుండి అరగంటకోసారి అలా చేశాడు.

ఉదయాన్నే ఇంటికి వెళ్ళి మందు తెచ్చి వేశాడు.

శంకరం మళ్ళీ వాంతి చేసుకోలేదు.

వరద మూడోరోజు పూర్తిగా తీసింది.

శంకరం జ్వరం తగ్గింది.

కళ్ళు తెరిచాడు శంకరం.

అన్నం తినకుండా బలం తెచ్చుకున్న మొదటి రోగి!

వరద తగ్గగానే గూడెం వాళ్ళు! పాలెం వాళ్ళు వెళ్ళిపోయారు.

ఎవరి కార్యక్రమాల్లో వాళ్ళు మునిగిపోయారు.

వరద సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నప్పుడు సాంబమూర్తికి గుర్తుకొచ్చింది.

ఇక్కడుండాల్సింది నేను కాదు.

సత్యనారాయణ!

సమయస్ఫూర్తి, నిస్వార్థ సేవ, దయా వున్న సత్యనారాయణ! ఎందుకంటే!

అసలు సిసలైన నాయకుడు అతడే!

అతనే నాయకుడు!

*